# ఉపవాసం ఘనత

**2వ అంశం:** రమజాన్ మాసం ప్రారంభం కాగానే స్వర్గద్వారాలు తెరువబడతాయి, నరకద్వారాలు మూయబడతాయి.

**عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا دَخَلَ رَمَضَانُ فُتِحَتْ أَبْوَابُ السَّمَآءِ وَغُلِّقَتْ أَبْوَابُ جَهَنَّمَ وَسُلْسِلَتِ الشَّيَاطِيْنُ. متفق عليه**

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసం మొదలు కాగానే ఆకాశద్వారాలు తెరువబడతాయి. నరక ద్వారాలు మూయబడతాయి. షైతానులను బంధించటం జరుగుతుంది.

*(బుఖారీ-ముస్లిం)*★

**3వ అంశం:** రమజాన్ నెలలో చేయబడే ఉమ్రాకు హజ్ (యాత్ర) చేసినంత పుణ్యం లభిస్తుంది.

**عَنْ عَطَاءٍ قَالَ: سَمِعْتُ ابْنَ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا يُحَدِّثُنَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِامْرَأَةٍ مِنَ الْاَنْصَارِ سَمَّاهَا ابْنُ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا فَنَسِيْتُ اسْمَهَا: "مَا مَنَعَكِ أَنْ تَحُجِّيْ مَعَنَا؟ قَالَتْ: لَمْ يَكُنْ لَنَا إِلَّا نَاضِحَانِ فَحَجَّ أَبُوْ وَلَدِهَا وَابْنُهَا عَلَى نَاضِحٍ وَتَرَكَ لَنَا نَاضِحًا نَنْضَحُ عَلَيْهِ قَالَ: فَإِذَا جَاءَ رَمَضَانُ فَاعْتَمِرِيْ فَإِنَّ عُمْرَةً فِيْهِ تَعْدِلُ حَجَّةً". رواه مسلم**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఇలా చెబుతుండగా తాను విన్నానని హజ్రత్ అతా (రహ్మలై) తెలిపారు: దైవప్రవక్త (సల్లం) ఒకానొక అన్సార్ మహిళను బహుశా (ఉమ్మెసినాన్‌ను) - అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఆ మహిళ పేరు తీసుకొని మరీ చెప్పారు. కాని నేనామె పేరు మర్చిపోయాను - ఉద్దేశ్యించి "నువ్వు మాతో పాటు హజ్ యాత్రకు రావటం లేదెందుకు?" అని అడిగారు. అందుకామె "(దైవప్రవక్తా!) మా దగ్గర రెండే రెండు ఒంటెలు ఉన్నాయి. వాటిలో ఒకదానిపై నా భర్త మరియు కుమారుడు ఇద్దరూ కలిసి హజ్ యాత్రకు వెళ్ళారు. ఒక ఒంటె ఇంటి దగ్గర ఉంది. దాని మీద మేము నీళ్ళ

---

★ *అల్లూలు వల్‌మర్జాన్ మొదటి భాగం - 652వ హదీసు*

https://teluguislam.net



మొదలగునవి తెచ్చుకుంటాం" అని విన్నవించుకున్నది. ఆమె మాటలు విని దైవప్రవక్త (సల్లం) "సరే అయితే రమజాన్ నెల రాగానే నువ్వు ఉమ్రా చేసుకో. దానికి హజ్ చేసినంత పుణ్యం లభిస్తుంది" అని అన్నారు. (ముస్లిం)[1]

**4వ అంశం : ఉపవాసం ప్రళయదినాన ఉపవాసి గురించి సిఫారసు చేస్తుంది**

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: "الصِّيَامُ وَالْقُرْآنُ يَشْفَعَانِ لِلْعَبْدِ يَوْمَ الْقِيَامَةِ يَقُولُ الصِّيَامُ أَيْ رَبِّ مَنَعْتُهُ الطَّعَامَ وَالشَّهْوَةَ فَشَفِّعْنِي فِيهِ، وَيَقُولُ الْقُرْآنُ: مَنَعْتُهُ النَّوْمَ بِاللَّيْلِ فَشَفِّعْنِي فِيهِ، قَالَ: فَيُشَفَّعَانِ". رواه احمد والطبراني[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ప్రళయదినాన ఉపవాసం మరియు ఖురాన్ (దైవ సన్నిధిలో) దాసుని గురించి సిఫారసు చేస్తాయి. "ప్రభూ! నేనితన్ని అన్నపానీయాలు సేవించకుండా, లైంగిక వాంఛల్ని తీర్చుకోకుండా ఆపి ఉంచాను. కనుక ఇతని విషయంలో నా సిఫారసును అంగీకరించు" అని అంటుంది ఉపవాసం. "ప్రభూ! నేనితన్ని రాత్రిపూట పడుకోనివ్వకుండా (ఆరాధనలో నిమగ్నుడై ఉండేలా) చేశాను. కనుక ఇతని విషయంలో నా సిఫారసు అంగీకరించు" అని అంటుంది ఖురాన్. అప్పుడు దేవుడు వారిద్దరి సిఫారసునూ అంగీకరిస్తాడు. (అహ్మద్, తబ్రానీ)[2]

**5వ అంశం : ఉపవాసానికి లెక్కలేనంత పుణ్యం లభిస్తుంది.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ اللهُ عَزَّوَجَلَّ: كُلُّ عَمَلِ ابْنِ آدَمَ لَهُ، إِلَّا الصِّيَامَ، فَإِنَّهُ لِي وَأَنَا أَجْزِي بِهِ، وَالصِّيَامُ جُنَّةٌ، فَإِذَا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ، فَلَا يَرْفُثْ يَوْمَئِذٍ، وَلَا يَصْخَبْ، فَإِنْ سَابَّهُ أَحَدٌ، أَوْ قَاتَلَهُ، فَلْيَقُلْ: إِنِّي امْرُؤٌ صَائِمٌ، وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَخُلُوفُ فَمِ الصَّائِمِ، أَطْيَبُ عِنْدَ اللهِ يَوْمَ الْقِيَامَةِ، مِنْ رِيحِ الْمِسْكِ، وَلِلصَّائِمِ فَرْحَتَانِ يَفْرَحُهُمَا، إِذَا أَفْطَرَ فَرِحَ بِفِطْرِهِ، وَإِذَا لَقِيَ رَبَّهُ، فَرِحَ بِصَوْمِهِ. رواه مسلم[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దేవుడు ఇలా ప్రకటించాడని దైవప్రవక్త (సల్లం) తెలియజేశారు: మనిషి చేసే సత్కార్యాలన్నీ అతని కొరకే పరిమితం, ఒక్క ఉపవాసం

---

1) హజ్ ప్రకరణం

2) అల్‌బానీ గారి సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం మొదటి భాగం, 973వ హదీసు

https://teluguislam.net



తప్ప. అది ప్రత్యేకంగా నా కొరకు పాటించబడుతుంది. అందుకని నేను స్వయంగా దానికి ప్రతిఫలం ఇస్తాను. ఉపవాసం (అగ్ని నుండి కాపాడే) డాలు లాంటిది. కనుక మీలో ఎవరయినా ఉపవాసముంటే ఆ రోజు వారు అశ్లీలపు మాటలు మాట్లాడరాదు. వ్యర్థ ప్రేలాపనలు చేయరాదు. ఎవరయినా తమల్ని దూషిస్తే లేక కయ్యానికి కాలుదువ్వితే వారితో తాము ఉపవాసమున్నామని (మర్యాదగా) చెప్పేయాలి.

ఎవరి చేతిలోనయితే ముహమ్మద్ ప్రాణముందో ఆయన సాక్ష్యం! ఉపవాసి నోటి నుండి వెలువడే పరిమళం ప్రళయదినాన దేవుని దృష్టిలో కస్తూరికన్నా ఎక్కువ ప్రీతికరమయినదయి ఉంటుంది. ఉపవాసి రెండు సందర్భాల్లో అమితానందం పొందు తాడు. ఒకటి, ఉపవాసాన్ని విరమించేటప్పుడు సంతోషిస్తాడు. రెండు, తన ప్రభువుని కలుసుకొని తన ఉపవాసానికి లభించే పుణ్యాన్ని చూసుకొని సంతోషిస్తాడు. *(ముస్లిం)*[1]

**6వ అంశం:** ఉపవాసుల కొరకు స్వర్గంలో ఒక ప్రత్యేకమైన ద్వారం నిర్మించ బడింది. దాని పేరు "రయ్యాన్"

عَنْ سَهْلِ بْنِ سَعْدٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ فِي الْجَنَّةِ بَابًا يُقَالُ لَهُ الرَّيَّانُ، يَدْخُلُ مِنْهُ الصَّائِمُوْنَ يَوْمَ الْقِيٰمَةِ لَا يَدْخُلُ مِنْهُ اَحَدٌ غَيْرُهُمْ. متفق عليه[2]

హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: స్వర్గానికి ఒక (ప్రత్యేక) ద్వారం ఉంది. దాని పేరు "రయ్యాన్". ప్రళయదినాన ఉపవాసులు దానిగుండానే స్వర్గప్రవేశం చేస్తారు. వారు తప్ప ఇతరులెవరూ ఆ ద్వారం గుండా ప్రవేశించలేరు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**7వ అంశం:** రమజాన్ నెలసాంతం ప్రతి రోజూ రాత్రి దేవుడు ప్రజలకు నరకం నుండి విముక్తి నొసగుతూ ఉంటాడు.

عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنْ رَّسُوْلِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِذَا كَانَتْ اَوَّلُ لَيْلَةٍ مِنْ رَمَضَانَ، صُفِدَتِ الشَّيَاطِيْنُ وَمَرَدَةُ الْجِنِّ، وَغُلِّقَتْ اَبْوَابُ النَّارِ، فَلَمْ يُفْتَحْ مِنْهَا بَابٌ، وَفُتِحَتْ اَبْوَابُ الْجَنَّةِ، فَلَمْ يُغْلَقْ مِنْهَا بَابٌ، وَنَادٰى مُنَادٍ: يَا بَاغِيَ الْخَيْرِ اَقْبِلْ. وَيَا بَاغِيَ الشَّرِّ اَقْصِرْ. وَلِلّٰهِ عُتَقَاءُ مِنَ النَّارِ. وَذٰلِكَ فِيْ كُلِّ لَيْلَةٍ. رواه ابن ماجه[1] (صحيح)

---

1) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం సంక్షిప్తం, 571వ హదీసు

2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి భాగం 708వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: రమజాన్ మాసపు తొలిరాత్రిలోనే షైతానులు, తలబిరుసు జిన్నులు బంధించబడతారు. నరక ద్వారాలు మూయబడతాయి. వాటిలో ఏ ఒక్కటీ తెరువబడదు. స్వర్గద్వారాలు తెరువబడతాయి. వాటిలో ఏ ఒక్కటీ మూయబడదు. "మంచిని కోరేవాడా! (ఆలస్యం చేయకుండా త్వరగా) ముందుకు నడు. ఓ చెడుని కోరేవాడా! ఆగిపో" అని ఒక ప్రకటన కర్త ప్రకటిస్తాడు. దేవుడు ప్రజల్ని నరకం నుండి విముక్తి నొసగుతాడు. ఈ పరంపర ప్రతిరోజూ రాత్రి కొనసాగుతూ ఉంటుంది. *(ఇబ్నెమాజా-సహీహ్)*[1]

**8వ అంశం :** ప్రతిరోజూ సాయంత్రం ఇఫ్తార్ సమయంలో కూడా దేవుడు ప్రజలకు నరకం నుండి విముక్తి నొసగుతుంటాడు.

**عَنْ جَابِرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ لِلهِ عِنْدَ كُلِّ فِطْرٍ عُتَقَاءَ وَذٰلِكَ فِيْ كُلِّ لَيْلَةٍ.** رواه ابن ماجه[2] صحيح

హజ్రత్ జాబిర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు ప్రతిరోజూ ఇఫ్తార్ వేళ ప్రజల్ని నరకం నుండి విముక్తి చేస్తూ ఉంటాడు. ఈ పరంపర ప్రతిరాత్రి కొనసాగుతూ ఉంటుంది. *(ఇబ్నెమాజా-సహీహ్)*[2]

**9వ అంశం :** రమజాన్ మాసంలో ఉపవాసాలు, నమాజులు పాటించేవారు ప్రళయదినాన సత్యసంధులు, షహీదుల వెంట ఉంటారు.

**عَنْ عَمْرِو بْنِ مُرَّةَ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: يَا رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَرَأَيْتَ إِنْ شَهِدْتُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ، وَأَنَّكَ رَسُوْلُ اللهِ، وَصَلَّيْتُ الصَّلَوَاتِ الْخَمْسِ وَأَدَّيْتُ الزَّكَاةَ، وَصُمْتُ رَمَضَانَ، وَقُمْتُهُ، فَمِمَّنْ أَنَا؟ قَالَ: مِنَ الصِّدِّيْقِيْنَ وَالشُّهَدَاءِ.**

رواه البزار وابن ماجه وابن حبان[1] (صحيح)

అమ్ర్ బిన్ ముర్రహ్ అల్‌జుహనీ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "దైవప్రవక్తా! ఒకవేళ నేను అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, మీరు దేవుని ప్రవక్త అని సాక్ష్యమిచ్చి, ఐదుపూటలా నమాజు చేసి, జకాత్ చెల్లించి, రమజాన్ నెలలో ఉపవాసాలు, నఫిల్ నమాజులు పాటిస్తే, నేను (ప్రళయదినాన) ఎవరి వెంట ఉంటాను?" అని అడిగాడు. అందుకాయన "సత్యసంధులు, షహీదులు వెంట ఉంటావు" అని బదులు చెప్పారు. *(బజ్జార్, ఇబ్నెమాజా, ఇబ్నెహిబ్బాన్-సహీహ్)*[3]

---

1) *అల్‌బానీగారి సహీహ్ సునసె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1331వ హదీసు*
2) *అల్‌బానీగారి సహీహ్ సునసె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1332వ హదీసు*
3) *అల్‌బానీగారి సహీహ్ అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్, మొదటి సంపుటి 993వ హదీసు*